# ECHO OF HIS CALL
# ప్రతిధ్వనించు పిలుపు
TELUGU

ECHO OF HIS CALL 1976-2026 · REACHING NATIONS

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXX | YEAR OF OUR LORD JESUS CHRIST, 2025 SEPTEMBER | No. 10


## THE HOLY BIBLE

Please memorize this portion

**కీర్తనలు 81:1-8**

1. మనకు బలమైయున్న దేవునికి ఆనందగానము చేయుడి యాకోబు దేవునిబట్టి ఉత్సాహధ్వని చేయుడి.
2. కీర్తనయెత్తుడి గిలకతప్పెట పట్టుకొనుడి స్వరమండలమును మనోహరమైన సితారాను వాయించుడి.
3. అమావాస్యనాడు కొమ్ము ఊదుడి మనము పండుగ ఆచరించు దినమగు పున్నమనాడు కొమ్ము ఊదుడి.
4. అది ఇశ్రాయేలీయులకు కట్టడ యాకోబు దేవుడు నిర్ణయించిన చట్టము
5. ఆయన ఐగుప్తు దేశసంచారము చేసినప్పుడు యోసేపు సంతతికి సాక్ష్యముగా దానిని నియమించెను. అక్కడ నేనెరుగని భాష వింటిని.
6. వారి భుజమునుండి నేను బరువును దింపగా వారి చేతులు మోతగంపల నెత్తకుండ విడుదలపొందెను
7. ఆపత్కాలమునందు నీవు మొఱ్ఱపెట్టగా నేను నిన్ను విడిపించితిని ఉరుము దాగు చోటులోనుండి నీకు ఉత్తరమిచ్చితిని మెరీబా జలములయొద్ద నిన్ను శోధించితిని.
8. నా ప్రజలారా, ఆలకించుడి నేను మీకు సంగతి తెలియజేతును అయ్యో ఇశ్రాయేలూ, నీవు నా మాట వినినయెడల ఎంతమేలు!

# కష్ట సమయాలలో కూడ గట్టిగా పట్టుకొనుము మరియు ధైర్యముగా ఉండుము!

***HOLD FAST & BE COURAGEOUS EVEN IN HARD TIMES!***

రెవరెండ్. ఏంజెలిన్ సెల్వకుమారి



ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు నామములో అనగా ఆయన మాత్రమే అసాధారణమైన మరియు ఆశ్చర్యమైన కార్యములు చేయుటకు శక్తి కలిగిన నామములో మీకు శుభములు తెలియజేయుచున్నాను. ఈ వర్తమానము మీకు ఆశీర్వాదకరముగా ఉంటుందని నేను విశ్వసించుచున్నాను, మీ ఆత్మ వర్థిల్లుచున్న ప్రకారము మీరు అన్ని విషయములలో వర్థిల్లాలని నేను మిమ్మును ప్రార్థించుచున్నాను.

కొన్ని రోజుల క్రితము, నేను దానియేలు గ్రంథము 3వ అధ్యాయమును చదువుచుంటిని. నేను ఈ వాక్యభాగమును ముందు అనేకసార్లు చదివినప్పటికీ, ఈ సమయమున అది నాకు లోతైన ఆదరణ మరియు పునః నిశ్చయతను తీసుకొనివచ్చినది. జాగ్రత్తతో కూడిన కొన్ని ఆలోచనలను మీతో పంచుకోవాలని నేను భావించి నడిపించబడ్డాను.

## హెబ్రీ సహోదరులు!

దానియేలుగ్రంథము 3వ అధ్యాయము నాటకీయ మరియు తీవ్రమైన సన్నివేశముతో ప్రారంభమవుతుంది. ముగ్గురు హెబ్రీ పురుషులు- షద్రకు, మేషాకు మరియు అబేద్నెగో తాను ఏర్పాటుచేసిన బంగారు ప్రతిమకు నమస్కరించమని రాజుచేత ఆజ్ఞాపించబడ్డారు.

తరువాయి భాగము 3వ పేజిలో




**ప్రతిధ్వనించు పిలుపు**

**క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!**

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశము !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

★ Please Subscribe and Share ★

ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## from your dearly beloved brother...



నీకు మేలు కలుగునట్లు..నీవు యెహోవా దృష్టికి యథార్థమైనదియు ఉత్తమమైనదియు చేయవలెను. -ద్వితీయోప... 6:18

ప్రియమైన స్నేహితులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క అమూల్యమైన నామములో మీకు శుభములు!

మీ ఆసక్తికరమైన ప్రార్థనలు, నిరంతర ప్రయాస, మరియు ఔదార్యమైన స్వేచ్ఛార్పణల ద్వారా సంఘటనల వెనుక నాతో నమ్మకముగా నిలిచిన ప్రభువునందు నా సహోదర మరియు సహోదరీమణులకు నేను నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను. మీరు నాకు దేవుని కృపావరమైయున్నారు, ప్రతి దిన సవాళ్ళు, శ్రమలు మరియు ఇబ్బందుల మధ్య అనేక దేశాలకు ఆయన నామమును ప్రకటించుటకు బలపరచినవారు.

నా విషయానికొస్తే, నేను దేవుని శాసనములను గట్టిగా పట్టుకొన్నాను, మరియు ఆయన నన్ను అవమానమునకు గురిచేయడని నేను విశ్వసించుచున్నాను. 119:31 నందు కీర్తనాకారుడు ఈ విధముగా సెలవిచ్చాడు:

యెహోవా, నేను నీ శాసనములను హత్తుకొనియున్నాను నన్ను సిగ్గుపడనియ్యకుము.

హత్తుకొనియున్నాను అనగా ఆలింగనము చేసుకొనుట, గట్టిగా పట్టుకొనుట మరియు దృఢముగా నిలిచియుండుట అని అర్థము. దేవుడు తన ప్రజలకు తన ఆజ్ఞలను ఇచ్చినప్పుడు, పదే పదే ఆయన తెలియజేసిన హెచ్చరిక ఏమనగా గట్టిగా పట్టుకొనుము లేక దృఢముగా కనెక్ట్ అవ్వాలి. ఈ కదలని సమర్పణ లేకుండ దేవుడు ఇచ్చిన లక్ష్యములను చేరుకొనుటకు కార్యములు నెరవేర్చువారికి మరొక మార్గము లేదు.

వ్యక్తిగతముగా, ప్రభువును హత్తుకొనుట అను నా ప్రయాణమును నా యౌవన దశనుండియే ప్రారంభము చేశాను. సఫలతతో కూడిన ఆత్మసంబంధమైన నడక చాలా సులువైన మరియు ఆదరణతో కూడినది కాదని నేను గ్రహించాను. ఇది ఉద్దేశపూర్వకమైన ప్రయత్నమును కోరుకుంటుంది- గట్టిగా పట్టుకొనుట, దృఢముగా నిలిచియుండుట, మన పూర్ణహృదయముతో ఆయనను హత్తుకొనియుండుట.

ఇవి కేవలము మాటలు కాదు, అవి లోతైన ఆత్మసంబంధమైన అనుభవములను ప్రతిబింబింపజేస్తాయి. అవి సూర్యరశ్మి లేక తుపాను, ఓటములు, అప్పగింతలు, ఒంటరితనము, రోగము, నష్టము, బాధ, హింస, శ్రమలు మరియు శోధనలు అను మొదలగు వాటన్నిటిలో దేవునితో సంబంధము కలిగి నిలిచియుండాలని అవి మాట్లాడతాయి.

మరొక ఉపరితలమునకు దృఢముగా అంటుకొనియున్నది అంత సులువుగా ఏ విధముగా వేరు చేయబడదో, అదే విధముగా మన జీవితములు ప్రభువైన యేసుక్రీస్తుకు దృఢముగా హత్తుకొనియుండాలి. మనము నిజముగా ఆయనను హత్తుకొన్నప్పుడు, ఆయన మన జీవితములలో వేరుచేయలేని భాగముగా అవుతాడు.

దృఢమైన రాయిమీద కట్టబడిన జీవితము ఇది- క్రుంగిపోయే ఇసుకమీద కాదు.

నేడు మన స్వంత జీవితములలో బైబిలులోని సంఘటనలు నెరవేరబడుటను మనము చూడగలము. అనేక ఇతర విశ్వాసాల ప్రజలు మరియు అనేక జీవిత ఇతర ప్రవర్తనలు కలిగినవారు సాక్ష్యమిచ్చునదేమనగా - ప్రభువైన దేవుడు, యేసుక్రీస్తు, ఇంకను సజీవముగా ఉన్నాడు మరియు మా మధ్యలో నివసించుచున్నాడు.

కొన్ని సమయాలలో, గట్టిగా పట్టుకొనుట, హత్తుకొనుట, లేక జీవిత అరణ్య అనుభవముల మధ్యలో దేవునిని దృఢముగా పట్టుకొనుట ఒత్తిడిని మరియు ఆయనతో సంబంధము కలిగియుండుటలో కష్టమును కూడ తీసుకొనివస్తుంది. ఏది ఏమైనా, దేవుని మాట మనకు తెలియజేయు నిశ్చయత ఏమనగా.



### మా మిషన్ విధానము

అది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబడ్డులమైయున్నాము. ఇది అవసరమైన గడియయైయి ఉన్నది.

HON. EDITOR-IN-CHIEF
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.

EX MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.

ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)

EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.

EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95661 31858

E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org

YOUTUBE CHANNEL
Echo of His Call

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ▫ BIBLECOR - Postal Courses (3 languages) ▫ YouTube Ministry ▫ Online Courses ▫ Theological Correspondence Courses (2 languages) ▫ Church Planting ▫ Nehemiah Bible Colleges ▫ Gospel Printing Press ▫ Great Commission Partners ▫ St. Paul's Matriculation School ▫ Crusades ▫ Community Development

మీ దేవుడైన యెహోవాను హత్తుకొనిన మీరందరును నేటివరకు సజీవులైయున్నారు. - ద్వితీయోప..4:4

ప్రభువైన యేసుక్రీస్తును గట్టిగా హత్తుకోవడము మన హెచ్చరికగా ఉండనివ్వండి. ఈ స్థిరమైన విశ్వాసము శ్రమల ద్వార విజయవంతముగా మనలను నడిపిస్తుంది, జయించువారినిగా మరియు కార్యములను నెరవేర్చువారినిగా చేస్తుంది.

ఈ కదలని సమర్పణ పరిశుద్ధమైన దేవుని భయములో నాటబడి యుండాలి, మన జీవితములలోని ప్రతి విషయమందు ఇది ప్రతిబింబించాలి.

మీరు మా ప్రార్థనలలో ఉన్నారు. ప్రభువైన యేసుక్రీస్తును గట్టిగా హత్తుకొనుము. మిగిలిన మీ జీవిత ప్రయాణము ఆశీర్వాదకరముగా మరియు ఫలభరితముగా ఉంటుంది.

మన ప్రభువైన యేసుక్రీస్తు కృప ఎల్లప్పుడు మీకు తోడైయుండును-గాక.
సహోదరులారా, మా కొరకు దయచేసి నిరంతరము ప్రార్థన చేయుండి.
క్రీస్తుయేసులో, మీ సేవకుడు,

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

E.mail : sam@echoofhiscall.org

1వ పేజి తరువాయి భాగము

వారు నమస్కరించుటకు తిరస్కరించినప్పుడు, వారు మండుచున్న అగ్ని గుండములో త్రోయబడ్డారు.

మనము 3వ అధ్యాయములోనికి లోతుగా పరిశీలనలోనికి వెళ్ళే మునుపు, సందర్భము కొరకు 2వ అధ్యాయమును క్లుప్తముగా చూచుట అనేది చాలా ప్రాముఖ్యము. ఆ అధ్యాయములో, రాజైన నెబుకద్నెజరు ఇబ్బందికరమైన కలను కనియుండెను. అతడు ఒక



King Nebuchad-nezzar has a troubling dream

ప్రతిమను చూశాడు, ఆ ప్రతిమయొక్క శిరస్సు మేలిమి బంగారుమయమైనదియు, దాని రొమ్మును భుజములును వెండివియు, దాని ఉదరమును తొడలును ఇత్తడివియు, దాని మోకాళ్లు ఇనుపవియు, దాని పాదములలో ఒక భాగము ఇనుపదియు ఒక భాగము మట్టిదియునై-యుండెను (దానియేలు 2:31-33).

కల యొక్క అర్థమును వివరించుటకు రాజు దానియేలును పిలిపించాడు. బంగారు తల రాజైన మిమ్ములనే సూచించుచున్నది మరియు మీ తరువాత ఇతర రాజ్యములు లేవనెత్తబడతాయి- అయితే ఏవియు కూడ మీ వంటి ప్రకాశవంతముగా లేక శక్తివంతముగా ఉండవు అని దానియేలు వివరించాడు (దానియేలు 2:38-39).

రెండవ అధ్యాయము మరియు మూడవ అధ్యాయమునకు మధ్యలో ఎంత సమయము ఉన్నదో మనకు తెలుపబడలేదు, అయితే రాజు హృదయములో ఏదో రేకెత్తించినట్లుగా కనబడుతుంది. నేను గతించిపోవుదును, మరియు నా తరువాత ఎవరో ఒకరు పరిపాలన చేయుదురు. అయితే ప్రజలు నా పరిపాలనను బంగారు యుగముగా జ్ఞాపకము ఉంచుకోవాలని కోరుకున్నాడు. గర్వము మరియు అభద్రతా భావముచేత, ఒక పెద్ద ప్రతిమను నిర్మించుటకు నిర్ణయమును తీసుకున్నాడు- తన ప్రతిమయే అయి ఉండవచ్చును- అందరు భయముతో తనను నమస్కరించాలని కోరుకొనుచు నిర్మించాడు.

## 1. స్వేచ్ఛతో ముడిపడి ఉంది!

వారు వారి అంగీలను నిలువుటంగీలను పై వస్త్రములను తక్కిన వస్త్రములను తియ్యకయే, యున్నపాటున ముగ్గురిని వేడిమి గలిగి మండుచున్న ఆ గుండమునడుమ పడవేసిరి. తాను వారిని బంధించి, వారి స్వేచ్ఛను తీసివేసి మండుచున్న అగ్ని గుండములో పడవేశానని రాజు ఆలోచించాడు. దేవుని ప్రణాళికను



God had a greater plan

పాడుచేయుటలో తాను విజయమును సాధించానని శత్రువు ఖచ్చితముగా విశ్వసించియుంటాడు.పట్టాలు తప్పించి, అలక్ష్యము చేసి, లేక చివరికి దానిని నాశనము చేసియున్నానని తలంచియుండవచ్చును. అయితే దేవుడు ఒక గొప్ప ప్రణాళికను కార్యరూపములో కలిగియున్నాడు.

కొంత సమయము, ముగ్గురు హెబ్రీ పురుషుల జీవితములు ముగించబడినట్లుగా కనిపించియుండవచ్చును. దేవుడు వెంటనే జోక్యము చేసుకొననందుకు సాతాను ఖచ్చితముగా ఆనందించి యుండ వచ్చును. తరచు, మనము ప్రార్థన చేస్తున్నప్పుడు, దేవుడు ఒకసారి జవాబును ఇస్తాడు. అయితే ఇతర సమయాలలో ఆయన మౌనముగా ఉండవచ్చును- కొన్నిసార్లు సంవత్సరములు మౌనముగా ఉండవచ్చును.





## అత్యంత ప్రాముఖ్యమైన గమనిక!

భవిష్యత్తులో ప్రతిధ్వనించు పిలుపు తపాలా పంపకములో అనివార్యమైన అంతరాయములు కలుగవచ్చును. ఎటువంటి అంతరాయము కలుగకుండ ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుకొనుటకు మీరు కోరుకున్నట్లయితే, దయచేసి మీ పేరు, చిరునామా, ఈ-మెయిల్ మరియు వాట్సాప్ నంబర్ అను మొదలగువాటిని ఉత్తరము, ఈ- మెయిల్, ఫోన్ కాల్ లేక యస్ యమ్ యస్ లేక వాట్సాప్ వర్తమానము ద్వారా వెంటనే పంపించుము.

మీ సహకారము మీకు చక్కగా సేవచేయుటానికి సహాయపడుతుంది!

మా చిరునామా :

ప్రతిధ్వనించు పిలుపు
10, మహమ్మద్ అబ్దుల్లా రెండవ వీధి, చేపాక్, చెన్నై- 600 005, ఇండియా
ఫోన్: ( + 91) 98412 71858/ 98410 71858 E.mail: sam@echoofhiscall.org

ఈ నిశ్శబ్దము మన విశ్వాసమును కదలించగలదు మరియు విడిచిపెట్టునట్లు మనలను శోధిస్తుంది.

మీ గురించి నాకు తెలియదు, అయితే నేను ప్రార్థించుచున్నప్పుడు, ప్రార్థించిన తరువాత, పరిస్థితులు బాగుపడడానికి బదులుగా, అవి అధ్వాన్నంగా మారుటను నేను అనుభవించాను. మనము హెబ్రీ సహోదరుల కథను చూచినట్లయితే, వారు వారి విశ్వాసమును ధైర్యముగా ఒప్పుకున్న తరువాత, అగ్ని తీవ్రతరము చేయబడినది- ఏడంతలు రెట్టింపు చేయబడినది.

ఒకవేళ, ప్రియమైన స్నేహితుడా, ప్రభువా, చెడునుండి అధ్వాన్నంగా ఎందుకు వెళ్లినది? అని నీకుగా నీవు అడుగుచుండవచ్చును నేను ప్రార్థించుచున్నాను- దీనిని నీవు ఎందుకు అనుమతిస్తున్నావు?

అవును, అగ్నిగుండములో త్రోయబడకుండ దేవుడు వారిని ఆపియుండవచ్చును. వారు దానిలోనికి ప్రవేశించకమునుపే ఆయన ఆ అగ్ని జ్వాలలను ఆర్పి ఉండవచ్చును. అయితే దేవుడు దీనికంటే గొప్ప దానిని చేశాడు-ఆయన వారికొరకు ఆ అగ్నిగుండములో వేచియున్నాడు, ఆయన అప్పటికే అక్కడ ఉన్నాడు, తన అరచేతులలో వారిని పట్టుకొనడానికి ఆయన సిద్ధముగా ఉన్నాడు.

వారు అగ్నిగుండములో పడినప్పుడు, వారు నేరుగా శాశ్వతమైన దేవుని హస్తములలోనికి పడ్డారని నేను విశ్వసించుచున్నాను. ఆయన వారికి ముందుగానే వెళ్లాడు. దేవుడు ఎల్లప్పుడు మనకు ముందుగా వెళ్లును-మనలను రక్షించుటకు ముందుగా నడచును, అగ్ని గుండములో కూడ. అగ్నిగుండము మధ్యలో కూడ ఆయన ఉంటాడు. మీరు ఒంటరివారు కాదు. మిమ్ములను బలపరచుటకు, కాపాడుటకు ఆయన అక్కడ వేచియుంటాడు.

దేవుని అనుమతి లేకుండ మన జీవితములలో ఏమి జరుగదు. తీవ్రమైన సమస్యల కాలము మనకు హాని చేయకుండ ఆయన అనుమతించును, అయితే రాబోవు తరములవారికి మనము సజీవ సాక్ష్యులుగా ఉంచుటకు అనుమతిస్తాడు. మన జీవితములు మరియు మన సాక్ష్యము నిలుస్తుంది. మనము ఒక వారసత్వమును విడిచిపెట్టుటకు దేవుడు మనలను పిలిచాడు.

## 2. స్వేచ్ఛలో విహరిస్తున్నారు!

ముగ్గురు వ్యక్తులు అగ్ని గుండములో పడవేయబడినప్పుడు, వారి కట్లన్నియు విప్పబడ్డాయి.



***Four men loose, walking in the midst of the fire***

వారి చేతులను మరియు పాదములను బంధించిన త్రాళ్లు వెళ్లిపోయాయి. ప్రభువు సన్నిధిలో, వారు స్వేచ్ఛపరులయ్యారు-అగ్నిలో కీడుకు గురి కాకుండ నడిచారు, వారి ప్రక్కన దేవుని కుమారుడుని ఉంచుకొని.

అందుకు రాజు నేను నలుగురు మనుష్యులు బంధకములులేక అగ్నిలో సంచరించుట చూచుచున్నాను, వారికి హాని యేమియు కలుగలేదు... దానియేలు 3:25

తమిళ్ బైబిల్‌లో, ఈ వచనము ఎంతో చక్కగా అనువదించబడినది- వారు నడచుచున్నారని మాత్రమే అది చెప్పడము లేదు, అయితే వారు విహరించుచున్నారని తెలియజేస్తుంది. ఎంతటి ఆశ్చర్యకరమైన చిత్రము ఇది! ఏ స్థలములోనైతే వారిని నాశనము చేయాలని చూశారో అదే స్థలములోనే వారి బంధకములు ఊడిపోయాయి.

ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా, మీరు అగ్ని వంటి శ్రమలలో ఉన్నట్లు మిమ్ములను మీరు కనుగొనవచ్చును. అయితే దేవుని సన్నిధిలో మీరు నిలిచియున్నంత వరకు, మీరు స్వేచ్ఛాపరులై యున్నారు. ఆయన ప్రతి బంధకమును విరిచివేయును. యేసుక్రీస్తు రక్తములో స్వాతంత్ర్యము ఉన్నది.

నన్ను అత్యధికముగా ఆశ్చర్యమునకు గురిచేసేది ఏమిటనగా వారు విడుదల పొందడము మాత్రమే కాదు, అయితే వారు ఏమి చేయుచున్నారు అని ఆలోచిస్తే వారు వారి యొక్క సృష్టికర్తతో విహరిస్తున్నారు!

దానిని గురించి ఆలోచించుము- ఎప్పుడు మనము విహరిస్తాము? ప్రజలు పార్కులలో లేక తోటలలో, నెమ్మదిగా ఉన్నప్పుడు మరియు తొందరలేని స్థితిలో ఉన్నప్పుడు, ఆనందించే వాతావరణములో లేక మంచి స్నేహితులతో ఉన్నప్పుడు, ఒత్తిడి లేక చింత లేనప్పుడు వారు విహరిస్తారు.

షద్రకు, మేషాకు మరియు అబెద్నెగోలు విహరించుట మీరు ఊహించగలరా?- నెమ్మదిగా మరియు ఒత్తిడి లేకుండ- మండుచున్న అగ్నిగుండములో! తాను వారిని కలిగియున్నానని శత్రువు తలంచాడు, అయితే వాడు ఒక శక్తివంతమైన సత్యమును గ్రహించలేదు, దేవుడు వారి వెనుక ఉన్నాడు.

ధైర్యముతో గట్టిగా ఈ విధముగా చెప్పుము. దేవుడు నా వెనుక ఉన్నాడు!

## 3. ఏ హానియు కలుగలేదు!

వారి చేతులు మరియు పాదముల బంధకములు విడిపించబడుటము మాత్రమే కాదు, వారు ప్రభువుతో నడవడము మాత్రమే కాదు- వారు పూర్తిగా ఎటువంటి హాని చెందలేదు. దానియేలు 3:25 ప్రకటించిన విధముగా,-... వారికి హాని యేమియు కలుగలేదు...

ఏ విధముగా సాధ్యము?

అగ్ని జాడయే లేదు, కాలిపోవుట, పొక్కులు, వారిమీద పొగ వాసన కూడ లేదు. దేవుడు వారిని పూర్ణముగా కప్పివేశాడు, వారు అగ్నిలో అసలు వేయబడలేదు అన్న విధముగా వారు ఉండిపోయారు.

అగ్ని గుండము దగ్గరికి వారు నడిపించబడుచున్నప్పుడు వారు 23వ కీర్తనను పాడుచు ఉండి ఉంటారని నేను ఊహిస్తున్నాను:

గాఢాంధకారపు లోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడను నీవు నాకు తోడైయుందువు నీ దుడ్డు కఱ్ఱయు నీ దండమును నన్ను ఆదరించును. కీర్తన 23:4.



***Yea, though I walk through the valley of the shadow of death, I will fear no evil!***

తరువాయి భాగము 6వ పేజీలో

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుటకు (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుటకు (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## సెప్టెంబర్ 19 2025 నుండి 2025 అక్టోబర్ 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✞ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

సెప్టెంబర్ 19. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క ప్రిన్సిపాల్, టీచర్లు, మరియు స్టాఫ్ సభ్యులను బట్టి

సెప్టెంబర్ 20. మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబములమీద ఆశీర్వాదములను బట్టి

సెప్టెంబర్ 21. మా బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సు యొక్క అభివృద్ధిని బట్టి

సెప్టెంబర్ 22. మా పనివారి కుటుంబికుల మీద దేవుని ఆశీర్వాదములు కుమ్మరించబడినందుకు

సెప్టెంబర్ 23. మా ప్రార్థన భాగస్వాములు, సపోర్టింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, గ్రేట్ కమీషన్ భాగస్వాములు మరియు వారి కుటుంబములను బట్టి

సెప్టెంబర్ 24. ఆగష్టు నెలలో మా అక్కరలన్నియు దేవుడు తన సమృద్ధిగల స్వభావముతో తీర్చినందుకు

సెప్టెంబర్ 25. 2025, ఆగష్టు 10వ తేదిన ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలు 57వ సంవత్సరములోనికి ప్రవేశించుటలో దేవుడు కృప చూపినందుకు.

సెప్టెంబర్ 26. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క నూతన అడ్మిషన్ల మీద దేవుని అనుగ్రహమును బట్టి

సెప్టెంబర్ 27. మా ప్రధాన సంఘము మరియు అన్ని శాఖ సంఘములలో మా ఆదివారపు కార్యక్రమముల ద్వారా దేవుని వాక్యములోని శక్తి ప్రత్యక్షపరచబడుచున్నది.

సెప్టెంబర్ 28. మా సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలకు నూతన విద్యార్థులను తీసుకొనివచ్చుటను బట్టి

సెప్టెంబర్ 29. మా మిషన్ పనివారి చేత చూపబడిన గొప్ప సమర్పణ కొరకు కృతజ్ఞతలు

సెప్టెంబర్ 30. పలురకములైన పరిచర్యల ద్వారా సువార్తను ముందుకు తీసుకొని వెళ్లుటలో మా సీనియర్ పాస్టర్ మరియు అయన కదలని సమర్పణను బట్టి

అక్టోబర్ 01. మా ఇంటిలోని ముద్రణాయంత్రము ద్వారా 16 భాషలలో మా మాసపత్రికను ముద్రించి మరియు ప్రచురించుటకు మరియు మిషన్ ఫీల్డులకు వాటిని పంపుటలో మమ్మును బలపరచినందుకు

అక్టోబర్ 02. ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ మీడియా పరిచర్య ద్వారా పంపబడుచున్న 5 నిమిషముల వర్తమానము ద్వార వస్తున్న ప్రోత్సహించే సాక్ష్యముల కొరకు కృతజ్ఞతలు

అక్టోబర్ 03. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల, మరియు బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులమీద దేవుని నిరంతర ఆశీర్వాదములను బట్టి

## ✞ వీటి కొరకు ప్రార్థించుము.....

అక్టోబర్ 04. క్రమముగా వేదాంత సెమినార్లను నిర్వహించుటలో దేవుని నడుపుదల మాకు సహాయము చేయునట్లు.

అక్టోబర్ 05. అన్ని దేశాల మధ్య ఐక్యత మరియు సమాధానము కొరకు

అక్టోబర్ 06. మా ఉప సంపాదకులు మరియు వారి కుటుంబములమీద ఆశీర్వాదములను బట్టి

అక్టోబర్ 07. మా భాగస్వాములు, రాష్ట్ర కో- ఆర్డినేటర్లు మరియు వారి కుటుంబములను బట్టి

అక్టోబర్ 08. ప్రపంచమంతట ప్రజల క్షేమము మరియు కాపుదల కొరకు

అక్టోబర్ 09. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క నూతన విద్యార్థుల ప్రవేశము కొరకు ( గ్రామ ఉన్నత పాఠశాల).

అక్టోబర్ 10. మా సువార్త ముద్రణా యంత్రము మీద దేవుని ఆశీర్వాదములను బట్టి

అక్టోబర్ 11. మా సీనియర్ పాస్టర్, యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అయన కుటుంబము యొక్క క్షేమము మరియు మంచి ఆరోగ్యము కొరకు

అక్టోబర్ 12. అన్ని దేశాలలోని విశ్వాసులు దేవునితో వారి సంబంధములయందు యథార్థత కలిగియుండునట్లు

అక్టోబర్ 13. ప్రతిధ్వనించు పిలుపు యొక్క యౌవన మరియు ఇంటర్నెట్ పరిచర్యల కొరకు

అక్టోబర్ 14. ప్రపంచములోని అనేక భాగములలో ఆర్థిక మాంద్యము ముగింపునకు వచ్చునట్లు

అక్టోబర్ 15. ప్రపంచమంత మిషనరీ పనివారి యొక్క దైవిక కాపుదల కొరకు

అక్టోబర్ 16. దేవునికి భయపడు నాయకులను బట్టి ప్రతి దేశము నడిపించబడునట్లు

అక్టోబర్ 17. దారిద్రరేఖ క్రింద ఉన్నటువంటి వారందరు ఆర్థికముగా అభివృద్ధి చెందునట్లు

అక్టోబర్ 18. ప్రతిచోట ప్రజలు అనుభవించుచున్న ప్రకృతి ప్రమాదాల విషయమై దైవిక కాపుదల కొరకు.

4వ పేజీ తరువాయి భాగము...

ఆయన నిజముగా వారితో కూడ ఉండెను- ఆయన వాగ్దానము చేసిన విధముగా ఓదార్చి మరియు విడిపించుటకు.

## ఇక్కడ కొన్ని ఆయన యొక్క అమూల్యమైన వాగ్దానములు!

జెకర్యా 2:8

... మిమ్మును ముట్టినవాడు తన కనుగుడ్డును ముట్టినవాడు...

యెషయా 49:16

చూడుము నా యరచేతులమీదనే నిన్ను చెక్కియున్నాను...

కీర్తన 91:11

నీ మార్గములన్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును.

కీర్తనలు 121:7

ఏ అపాయము రాకుండ యెహోవా నిన్ను కాపాడును ఆయన నీ ప్రాణమును కాపాడును..

యోహాను 10:28

నేను వాటికి నిత్యజీవమిచ్చుచున్నాను గనుక అవి ఎన్నటికిని నశింపవు, ఎవడును వాటిని నా చేతిలో నుండి అపహరింపడు.

ప్రియమైన స్నేహితులారా, అధిక లేదా ఊపిరాడకుండ చేసే ఎటువంటి పరిస్థితిలో ప్రస్తుతము నీవు ఉన్న- ఎటువంటి హాని లేకుండ నీవు బయటకు వస్తావు. ఊరక ప్రభువును హత్తుకొనియుండుము. మార్గము లేని చోట ఆయన మార్గమును ఏర్పరచును.

దుర్వాసనలాడే సంబంధములో మీరు చిక్కుకొనియుండవచ్చును, ఆర్థికపరమైన కష్టములలో మునిగిపోయి ఉండవచ్చును, తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుచు ఉండవచ్చును, చట్టపరమైన యుద్ధములో చిక్కుకొనియుండవచ్చును, లేక ప్రియులైన వారిని పోగొట్టుకొని బాధపడుచు ఉండవచ్చును. అయితే దీనిని జ్ఞాపకముంచుకొనుము- దేవుడు నీ వెనుకే ఉన్నాడు.

ఆయన వాగ్దానములను క్లెయిమ్ చేయుము. తుపానులో కూడ నిరంతరము దేవునికి స్తోత్రములు చెల్లించుము. ఆయన నిన్ను ఆ పరిస్థితినుండి బయటకు తీసుకొని వచ్చును లేక దానిని సహించుటకు కృపను అనుగ్రహించును- ఎటువంటి హాని లేకుండ.

ముగ్గురు హెబ్రీ మనుష్యుల లాగా, వారు అగ్నిగుండములోనుండి ఎటువంటి హాని లేకుండ వచ్చినట్లుగా!

## 4. అగ్ని యే హాని చేయలేదు!

దానియేలు 3.27 సెలవిచ్చునదేమనగా, ... అగ్ని యే హానియు చేయలేదు.

దాని అర్థమేమనగా మీరు ఉన్న పరిస్థితి మీ మీద ఎటువంటి అధికారమును కలిగియుండలేదు. హల్లెలూయా!

రాజు మరియు అతని అధికారులు అగ్ని వారిని కాల్చి వేస్తుందని విశ్వసించారు. అయితే వాస్తవమునకు జరిగినది ఒక గొప్ప కార్యము. అగ్ని ఫలితమును నిర్ణేశించలేదు- దేవుని శక్తిచేత హెబ్రీ మనుష్యులు పరిస్థితిని నిర్ణేశించారు.

నేను దీనిని చెప్పనిమ్ము. మీరుగా మీరు దానికి అధికారము ఇవ్వకపోతే, మీ పరిస్థితి మీ మీద ఎటువంటి అధికారము కలిగియుండలేదు.


మీ భయము, బాధ లేక ప్రమాదమునకు మిమ్మును మీరు స్వాధీనపరచుకొనవద్దు. పరిస్థితి మిమ్ములను నడిపించడానికి తిరస్కరించుము. దేవుని కుమారుడిగా, మీరు ఆయన అధికారమును మోసికొనిపొమ్ము. అగ్ని వాస్తవమై యుండవచ్చును, అయితే నాలుగవ వ్యక్తితో నడిచే వ్యక్తి విషయములో అది శక్తిలేనిది!

## 5. అది దేవుని మహిమను తీసుకొనివచ్చినది!

మన జీవితములలో ప్రతి సంఘటన- సంతోషకరమైన లేక బాధకరమైన- ఒక దైవిక ఉద్దేశమును కలిగియున్నది. అదేమనగా దేవునికి మహిమను తీసుకొని వచ్చుట

అవును, బాధ కూడ, నష్టము కూడ, అగ్ని కూడ.

ఆశ్చర్యకార్యమును చూచిన తరువాత, రాజైన నెబుకద్నెజరు ఈ విధముగా ప్రకటించాడు:



*King Nebuchadnezzar's command*

నెబుకద్నెజరు షద్రకు, మేషాకు, అబేద్నెగోయను వీరి దేవుడు పూజార్హుడు, ఆయన తన దూతనంపి తన్నాశ్రయించిన దాసులను రక్షించెను. వారు తమ దేవునికి గాక మరి ఏ దేవునికి నమస్కరింపకయు, ఏ దేవుని సేవింపకయు ఉందుమని తమ దేహములను అప్పగించి రాజు యొక్క ఆజ్ఞను వ్యర్థపరచిరి.

తరువాయి భాగము 8వ పేజీలో

NEHEMIAH BIBLE COLLEGES,
Qualification : 10th Standard & above
Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Rush for admission! Medium : Tamil (Part Time)
Hindi (Residential) (Sponsorship Available)
Diploma in Theology
Recognised by International Christian Leaders & Senior Pastors for the past 55 years
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## MAIN CHURCH PROGRAMMES

1. Prayer Service : 24 hours
2. **ECHO OF HIS CALL** - Monthly Magazines :English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikan.
3. **BIBLECOR** - Basic Bible Courses (English, Tamil & Hindi)
4. Theological Correspondence Courses: English & Tamil
5. Nehemiah Bible Colleges (Chepauk, Santhoshapuram & Velachery)
6. Great Commission Partners (Network of Pastors)
7. Training Programmes – Seminars & Retreats
8. Crusades
9. Literature Distribution and Follow Up
10. Gospel Printing Press - Publications
11. St. Paul's Matriculation School - Village English High School
12. Sunday Schools (Chepauk) : 10.30 a.m. Sunday & (Velachery, Balaji Nagar & Santhoshapuram) 3.00 p.m. Sunday
13. **Early Morning Service : 5.30 a.m. Sunday**
14. **Preliminy Service : 8.00 a.m. Sunday**
15. **Tamil Service : 8.30 a.m. Sunday**
16. **Youth Meeting : 11.00 a.m. Sunday**
17. **Fellowship Lunch : 1.00 p.m. Sunday**
18. **Telugu Service : 4.00 p.m. Sunday**
19. **Hindi Service : 5.00 p.m. Sunday**
20. **Tamil & English Service : 6.00 p.m. Sunday**
21. Feedback Time : 7.30 p.m. Sunday
22. Women's Prayer : 5.30 p.m. Wednesday
23. Men's Prayer : 7.30 p.m. Friday
24. Discipleship Meeting : 6.00 p.m. Saturday
25. House Meetings : 6.30 p.m. Tuesday & Thursday
26. Special Holy Communion : 6.00 a.m. 1st day of each month
27. Ministers' Meeting : 6.00 p.m. First Saturday
28. Parents' Prayer : 4.00 p.m. First Sunday
29. Night Prayer : 9.30 p.m. Third Friday
30. Fasting Prayer : 9:30 a.m. Second Saturday
31. Holy Communion : Second Sunday Services
32. Youth / Kid Prayer : 10.00 p.m. daily (over phone)
33. Staff Devotion : 9.00 a.m. daily
34. Office : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిపైన మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే బైబిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, **Post Box 2957**
CHEPAUK, CHENNAI - 600 005.
**Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,**
**Cell : 98410 71852, 95661 31858**
**E.mail : biblecor@yahoo.co.in**

### ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

### పన్ను మినహాయింపు

పేద మరియు అనాథ పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| **Account Name** | : | **ECHO OF HIS CALL EDUCATIONAL TRUST** |
| **Account Number** | : | **1023 2923 805** |
| **Bank Name** | : | **STATE BANK OF INDIA** |
| **Branch** | : | **TRIPLICANE, CHENNAI - 600 005** |
| **IFSC Code** | : | **SBIN 0000249** |
| **SWIFT Code** | : | **SBI NIN BB 455** |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## దీన పరిచర్యను హెచ్చించు ప్రభువు

నా తొలిదినములనుండి, ప్రభువు నాకు గొప్ప ఆసక్తిని అదే విధముగా ప్రజలను తన మహిమగల సువార్త ద్వారా ఏ విధముగానైనను చేరాలనే గొప్ప భారమును అనుగ్రహించాడు. ఏ విధముగానైనను సరే ప్రజలు యేసుక్రీస్తు యొక్క రక్షణను అనుభవించుటకు నేను సువార్తను చెప్పునట్లు నన్ను బలపరచాడు (1 కొరింథీ.. 9:22). ఒకరోజు, ప్రభువైన యేసుక్రీస్తు యొక్క ప్రేమను రోజుకు ఒక్కరికైనా సువార్త పత్రికను ఇచ్చుట ద్వారానైన లేక వ్యక్తిగతముగా క్రీస్తు ప్రేమను పంచుట ద్వారానైనా చెప్పుటకు నేను నిర్ణయించుకున్నాను. ప్రభువు ఇప్పటికి ఈ భారమును కొనసాగించటానికి నాకు సహాయము చేయుచున్నాడు.

1971వ సంవత్సరమునుండి అనగా నేను తమిళనాడు ప్రభుత్వము కొరకు పనిచేయుచున్న దినములనుండి, నేను సువార్త కరపత్రికలను నా ఇంటినుండి కార్యాలయమునకు అదే విధముగా కార్యాలయము నుండి ఇంటికి వెళ్ళు మార్గములో పంచు అలవాటును కలిగియుంటిని. నేను ఈ పరిచర్యలో ఉన్నప్పుడు, వేలసంఖ్యలో అన్యజనులను అదే విధముగా కొంతమంది భక్తిగల ప్రజలను కలుస్తు ఉంటిని. ఇది కాకుండ, ఈ పరిచర్య ద్వారా నేను పరిచయము చేసుకున్న వ్యక్తులతో చెన్నైనందు సంఘ పరిచర్య ప్రారంభించుటకు సామర్థ్యుడనైతిని.

చాలినంత సాహిత్యమును పొందుకొనుటకు నేను కష్టముగా అనుకున్నాను, స్థానికముగా ఉన్న ముద్రణాయంత్రము వారిని సువార్త సాహిత్యమును ముద్రించుటకు సమీపించాను ఎలయనగా సువార్త కరపత్రికలను నేను ఉచితముగా పంచుతు ఉంటిని. ముద్రణాయంత్ర యజమానులు సువార్త కరపత్రికలను నా పరిచర్య కొరకు ముద్రించుటకు అయిష్టముగా ఉండిరి. ఇది అనేకసార్లు అసౌకర్యముగా నేను ఉండునట్లు చేసినది. ఇటువంటి వ్యతిరేక పరిస్థితులు మధ్యలో, ప్రభువు పరిచర్యను కొనసాగింపచేశాడు.

అనేకసార్లు, ఇతర విశ్వాసములకు సంబంధించిన స్నేహితులకు సువార్త కరపత్రికలను పంచుతూ ఉన్నప్పుడు నేను శారీరకముగా దాడికి గురిచేయబడ్డాను. అయితే దేవుడు సమస్త చెడు ప్రభావములనుండి కాపాడాడు మరియు తన పరిచర్యలో ముందుకు వెళ్ళునట్లు నాకు సహాయము చేశాడు.

ప్రస్తుతము, నేను ఎవరినైతే నమ్మకముగా సేవించానో ఆ ప్రభువు వీధులు మరియు సంత వీధులలో సువార్త కరపత్రికలను పంచే నా దీన పరిచర్యను ఘనపరిచాడు మరియు సువార్త సాహిత్యము అను ఒక గొప్ప పరిచర్యతో నన్ను ఆశీర్వదించాడు. ప్రభావవంతమైన ఉద్యోగులు, ఆధునిక ముద్రణా సాధనములు, భవనములు మొదలగువాటితో ఆశీర్వదించాడు. ప్రస్తుతము మీకు తెలిసిన విధముగా, దేవుని కృపచేత, ఈ పరిచర్య అనేక దేశాల ప్రజలకు యేసుక్రీస్తు సువార్త ద్వారా చేరుతుంది. ఎలయనగా మేము మాసపత్రికను 16 భాషలలోనికి అనువాదము చేసి సువార్త సాహిత్యమును ప్రచురించుచున్నాము. ఆ భాషలేవనగా, ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హిందీ, మరాఠి, కన్నడ, బెంగాలి, గుజరాతి, ఒరియా, అస్సామెసె, పంజాబి, ఉర్దు, నేపాలి, సిన్హల మరియు అఫ్రికన్స్. మా ప్రధాన సంఘములో 5 భాషలలో మేము ఆరాధన కార్యక్రమములను కలిగియున్నాము ఆ భాషలేవనగా, ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు మరియు హిందీ ప్రతి ఆదివారము.

యేసుక్రీస్తు మన కొరకు గొప్ప కార్యములు చేసియున్నాడు(కీర్తనలు 126:3). కన్నీళ్లు విడుచుచు విత్తువారు సంతోషగానముతో పంటకోసెదరు (కీర్తనలు 126:5).

*************

---

6వ పేజి తరువాయి భాగము...

కాగా నేనొక శాసనము నియమించుచున్నాను, ఏదనగా, ఈ విధముగా రక్షించుటకు సమర్థుడగు దేవుడు గాక మరి ఏ దేవుడును లేడు. కాగా ఏ జనులలోగాని రాష్ట్రములో గాని యే భాష మాటలాడు వారిలో గాని షద్రకు, మేషాకు, అబేద్నెగో యనువారి దేవుని ఎవడు దూషించునో వాడు తుత్తునియలుగా చేయబడును, వాని యిల్లు ఎప్పుడును పెంటకుప్పగా ఉండుననెను (దాని-యేలు 3:28-29).

దేవుడు అగ్నిని అనుమతించాడు. అది తీవ్రతరమగుటకు కూడ అయన దానిని అనుమతించాడు. ఎందుకు? మొదట, ఎలయనగా విశ్వాసముతో దాని ద్వారా నీవు నడువాలని అయన విశ్వసించాడు.

రెండవదిగా, తన నామమునకు మహిమను తీసికొని వచ్చుటకు నీ సాక్ష్యమును అయన ఉపయోగించుకొనును. కాబట్టి ధైర్యము తెచ్చుకొనుము, నా సహోదరుడా, నా సహోదరి-నీవు ఏ పరిస్థితుల ద్వార వెళ్లుచున్నావో అది వ్యర్థము కాదు. అది దేవునికి మహిమను తీసుకొని వచ్చును, మరియు ఈ అగ్నినుండి అయన యొక్క శక్తిగల పాత్రగా నీవు బయటకు వస్తావు, శుద్ధిచేయబడిన మరియు ప్రకాశవంతమైన వ్యక్తిగా బయటకు వచ్చెదవు.

### 6. ప్రమోషన్!

కొన్నిసార్లు మనకుగా మనమే ఈ విధముగా అడుగుచు కనుగొనుచుంటాము, దేవుడే సమస్త మహిమ మరియు ఘనతను పొందుకుంటె ఏమిటి లాభము? అయన మాత్రమే హెచ్చింప-బడితే- దీనియంతటిలో నేనెక్కడ ఉందును?

అయితే దానియేలు 3వ అధ్యాయ-ములోని మిగిలిన భాగమును మనము చదివినట్లయితే, మనము ఒక అందమైన సత్యమును చూస్తాము. అయనయందు నమ్మకముతో విశ్వాస-ముంచువారికి అయన ఫలము దయచేయువాడై-యున్నాడు.

షద్రకు, మేషాకు మరియు అబెద్నెగో అనువారు ఆత్మసంబంధముగా ఘనపరచబడటము మాత్రమే కాకుండ, భూమిమీద కూడ ఘనపరచబడ్డారు.

అంతట నుండి రాజు షద్రకు, మేషాకు, అబెద్నెగోయను వారిని బబులోను సంస్థానములో హెచ్చించెను (దానియేలు 3:30).

సాతాను వారి నాశనమును కోరుకున్నాడు. అతడు ఉద్దేశించినదేమనగా:

వారి జీవితములను ముగించాలనుకున్నాడు, రాజుతో అనుగ్రహమును ముగించాలనుకున్నాడు, వారి పరిచర్యను ముగించాలనుకున్నాడు, వారి కొరకు దేవుడు కలిగియున్న ప్రణాళికను నాశనము చేయాలనుకున్నాడు, వారి శ్రమలకు సాక్ష్యులుగా ఉన్న వారి విశ్వాసములను ముగించాలి అనుకున్నాడు, మరియు తుదకు, దేవుని రాజ్య విస్తరణను నిలిపివేయాలనుకున్నాడు.

అయితే వీటిలో ఏదియు సంభవించలేదు.

బదులుగా, దేవుడు శత్రువుయొక్క ప్రణాళికను వాడి తలమీదికే తెచ్చాడు మరియు భూమియంతట తన రాజ్యమును విస్తరింపజేయుటకు పరిస్థితిని ఉపయోగించుకున్నాడు.

అగ్ని దేనిని నెరవేర్చినదో చూడుము:

అది దేవుని ప్రణాళికను నెరవేర్చినది. అది దేవునికి మహిమను తీసుకొని వచ్చినది. అది వారి విశ్వాసమును బలపరచడము మాత్రమే కాదు, అయితే ఇతర యూదుల విశ్వాసములను కూడ బలపరచినది- చివరికి యూదేతరులు కాని వారిని కూడ అనగా రాజు కూడ. అది దేవుని మరియు మనిషి (రాజు)దృష్టిలో అనుగ్రహమును తీసుకొని వచ్చినది. అది వారి జీవితములను ముగించలేదు. బదులుగా, అది వారికి నూతన ప్రారంభమును ఇచ్చినది-నూతనపరచబడిన ఉద్దేశము, దర్శనము మరియు స్థాయి. శత్రువు కీడును తలస్తే దేవుడు దానిని మేలుకు మార్చాడు అని అది రుజువు పరచినది (ఆదికాండము 50:20).

రాజు- బంగారు ప్రతిమకు నమస్కరించమని ఒకసారి ఆజ్ఞాపించిన రాజే- ఇశ్రాయేలీయుల దేవుని యొక్క ఔన్నత్యమును బహిరంగముగా ప్రకటించాడు.

...ఈ విధముగా రక్షించుటకు సమర్థుడైన దేవుడు మరొకడు లేడు (దానియేలు 3:29).

## 7. ఆసక్తి - వారసత్వమును విడిచిపెట్టుట!

తుదకు, ముగ్గురు హెబ్రీ మనుష్యులు తమ వెనుక శక్తివంతమైన మరియు శాశ్వతమైన వారసత్వమును విడిచిపెట్టారు-కదలని విశ్వాసము అనగా 2025వ సంవత్సరము ఈనాటికి కూడ ఆ విశ్వాసము మనతో మాట్లాడు వారసత్వము.

అగ్నిగుండములోనికి వారు వెళ్లునట్లుగా ఆయన అనుమతించాడు ఎలయనగా వారు రాబోవు తరములవారికి ఒక సాక్షిగా నిలువబడుటకు. వారి కథ ప్రభువుకొరకు అదే ఆసక్తిని కలిగి జీవించునట్లు మనలను సవాలు చేస్తుంది మరియు స్ఫూర్తినిస్తుంది.

### వారు ధైర్యముగా ప్రకటించారు:

..మేము సేవించుచున్న దేవుడు మండుచున్న యీ అగ్నిగుండములోనుండి మమ్మును తప్పించి రక్షించుటకు సమర్థుడు, మరియు నీ వశమున పడకుండ ఆయన మమ్మును రక్షించును, ఒకవేళ రక్షింపకపోయినను రాజా, నీ దేవతలను మేము పూజింపమనియు, నీవు నిలువబెట్టించిన బంగారు ప్రతిమకు నమస్కరింప-మనియు తెలిసికొనుము. దానియేలు 3:17-18.

ప్రభువు కొరకు వారు కలిగియున్న ధైర్యము మరియు నిశ్చయతను చూడుము! వారి విశ్వాస విషయములో రాజీ పడటానికి బదులుగా వారు మరణమును ఎదుర్కొనుటకు సిద్ధముగా ఉండిరి.

మన మార్గములో పరిస్థితులు వెళ్లనప్పుడు ఎన్నిసార్లు మనము నిరుత్సాహపడుదుము? మరియు పరిస్థితులు వ్యతిరేకముగా ఉన్నప్పటికీ ఈ యౌవనులు వారి కదలని భక్తి ద్వారా వారి విశ్వాసమును స్థిరపరచుకో-వడము మాత్రమే కాదు- మన విశ్వాసమును కూడ.

### నన్ను అడుగనిమ్ము:

మీరు ఇంకను దేవుని సేవించుచున్నారా... ఓటముల మధ్య? అనారోగ్య పరిస్థితులలో? కుటుంబ సమస్యలలో? అనారోగ్య సవాళ్లతో? పని ఒత్తిడి మధ్యలో? వ్యక్తిగత గుండెనొప్పి మధ్యలో? మాటిమాటికి నిరాశ చెందిన పరిస్థితుల మధ్యలో? ఆశీర్వాదము మరియు సమృద్ధి మధ్యలో కూడ?

**Don't turn back.**



***He is near, and His arms are open***

ఆయన మీ కొరకు వేచియున్నాడు. అందుకోసమే యేసుక్రీస్తు సిలువమీద చనిపోయాడు- కాబట్టి ఆయన మనకొరకు విజ్ఞాపన చేయుగలడు మరియు మనము వెళ్లుచున్న పరిస్థితులను ఆయన పూర్తిగా గ్రహించగలడు. ఆయన దూరముగా లేడు లేక ఉదాసీనతగా లేడు, ఆయన దగ్గరగా ఉన్నాడు మరియు ఆయన చేతులు చాపబడియున్నాయి.

కాబట్టి ఆయనను హత్తుకొనుము

ఆసక్తితో ఆయనను సేవించుము.

వారసత్వమును విడిచిపెట్టే జీవితమును జీవించుము.

**********

**WANTED**

1. COMPUTER OPERATORS (with typing knowledge)
2. ASSISTANT PRINTING PRESS OPERATORS

Contact: ECHO OF HIS CALL (+91) 98412 71858, E.mail : sam@echoofhiscall.org

### గమనిక

మా మొబైల్ నంబర్లను మీ మొబైల్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

\- సంపాదకుడు

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### 1. Bank : State Bank of India

| | | |
|---|---|---|
| Branch | : | **Triplicane, Chennai-5** |
| Name | : | **S. Sam Selva Raj** |
| A/C No. | : | **1023 2934 679** |
| IFSC | : | **SBIN 00 00 249** |

SWIFT CODE : **SBI NIN BB 455**

### 2. Bank : ICICI Bank

| | | |
|---|---|---|
| Branch | : | **Anna Salai, Chennai-6** |
| Name | : | **Echo of His Call** |
| A/C No. | : | **6038 0502 2319** |
| IFSC | : | **ICIC 000 6038** |

### 3. Bank : State Bank of India

**(This Account is for Tax Exemption for Indians only )**

| | | |
|---|---|---|
| Branch | : | **Triplicane, Chennai-5** |
| Name | : | **Echo of His Call Educational Trust** |
| A/C No. | : | **1023 2923 805** |
| IFSC | : | **SBIN 00 00 249** |

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**

*****

E.mail : sam@echoofhiscall.org

## ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, ట్రాక్టులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-     జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/24-26**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS Patrika Channel"**

on 6th SEPTEMBER, 2025

**If un-delivered please return to:**

**ECHO OF HIS CALL (TELUGU)**
**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

*JESUS LOVES YOU!*

To

GOD BLESS YOU!

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**